ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 60 శనివారం 01-03-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## దక్షిణాది రాష్ట్రాల తిరుగుబాటు తప్పదు

- జనాభా ప్రాతిపదికన లోక్‌సభ సీట్లు పెంచే కుట్ర
- దీంతో ఉత్తరాది రాష్ట్రాలకే భారీగా ప్రయోజనం - దక్షిణాది ఓట్లతో పనిలేకుండా గెలవాలని ఎత్తుగడ
- జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికే శిక్ష - ఇప్పటికే పన్నుల వాటాలో తెలంగాణకు అన్యాయం
- మేం రూపాయిస్తే 42 పైసలే వెనక్కి వస్తోంది - బిహార్‌కు రూ.7.60, యూపీకి రూ.3 ఇస్తున్నారు
- మోదీ కుట్రను కచ్చితంగా తిప్పికొడతాం - ఇతర భాషలను బలవంతంగా రుద్దితే ఊరుకోం - విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటు సీట్లను పెంచకుండా శిక్షించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అలా జరిగితే దక్షిణాది రాష్ట్రాల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. దక్షిణాది సీట్లు తగ్గవంటూ అమిత్ షా చెబుతున్నారని, పెంచబోమన్న లాజిక్ అందులో కనబడుతోందని వ్యాఖ్యానించారు. ఉత్తరాది బీమారు(బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, యూపీ) రాష్ట్రాలకు సీట్లు పెంచుకుని, శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ పన్నాగం పన్నిందని ఆరోపించారు. కేంద్రం సూచనలు పాటిస్తూ జనాభాను నియంత్రించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుట్రను తప్పకుండా తిప్పికొడతామని ప్రకటించారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. డీలిమిటేషన్‌లో లోక్‌సభ సీట్లు తగ్గబోవని చెబుతున్న అమిత్‌షా దామాషా పద్ధతిలో ఎన్నిసీట్లు పెంచబోతున్నారో ఎందుకు చెప్పడం లేదని రేవంత్ ప్రశ్నించారు. లోక్‌సభ సీట్ల పెంపులో కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రాతిపదిక ఏమిటని అడిగారు. ఇప్పుడున్న సీట్ల దామాషానా? జనాభా దామాషానా? చెప్పకుండా తగ్గవంటూ స్పష్టత లేని సమాధానం అమిత్‌షా ఎలా ఇస్తారన్నారు. నియోజకవర్గాల పునర్విభన ద్వారా బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బీమారు రాష్ట్రాల సీట్లు పెంచుకుని, దక్షిణాది రాష్ట్రాల సీట్లు, ఓట్లతో పని లేకుండా శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇది దేశంలో తీవ్రమైన సంక్షోభాన్ని సృష్టించబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సీట్ల దామాషా ప్రకారం 17 సీట్లకు ఇంకా 9 సీట్లు కలిసి మొత్తం 26 సీట్లు రావాలన్నారు. సీట్ల దామాషా కాదంటే 1971 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని సీట్ల పెంపును ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. గత యాభై ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను పాటించడంతో జనాభా బాగా తగ్గిందని చెప్పారు. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు పాటించకపోవడంతో జనాభా విపరీతంగా పెరిగిందన్నారు. ప్రస్తుత జనాభాను ప్రాతిపదికగా తీసుకొని, దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా, రాజకీయంగా నిర్వీర్యం చేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దక్షిణాదిలో బీజేపీకి బలం లేనందున ఇక్కడి రాష్ట్రాలకు కేంద్రంలో న్యాయమైన వాటా ఇవ్వకూడదన్నదే ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే పన్నుల వాటాల్లో జనాభా తక్కువైన కారణంగా తెలంగాణ తీవ్రంగా నష్టపోతోందని చెప్పారు.

## కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

**విభేదాలు అన్నవి ఉత్తిమాటలేనన్న మీనాక్షి**

**లేక్‌వ్యూలో మీనాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం**



**హైదరాబాద్,ఫిబ్రవరి28:** పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లధానికి కృషి చేస్తానన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో బసలచేసిన ఆమెను సిఎం రేవంత్, మంత్రి పొన్నంలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు..ప్రజాస్వామ్యం కాంగ్రెస్ లో ఎక్కువ..పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. అందరి అభిప్రాయాలకు సముచితస్థానం కల్పిస్తూ ముందుకెళ్తామన్నారు. తెలంగాణను సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో..ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇక కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చాలా సాదా సీదా వ్యక్తి. దిల్ కుష్ తో కార్యాలయ బయట కార్యకర్తలను కలిసి విష్ చేశారు. బొకేలు ఇస్తుంటే నిరాకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ బ్రహ్మచారిణి. చాలా సాదా సీదాగా ఉంటారు. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్టాల్లో్ ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె విమాన ప్రయాణం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్దాంతంలో భాగం. ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞలతోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడైనా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయనున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు.

## బాబూ రాజేంద్రప్రసాద్‌కు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,ఫిబ్రవరి28:** ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు నివాళి అర్పించింది. రాజ్యాంగపరిషత్ ఛైర్మన్‌గా, స్వతత్ర భారత తొలి రాష్ట్రపతిగా ఆయన జాతికి సేవ చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆబూ సేవలను స్మరించుకున్నారు.త

## బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎంపిక కసరత్తు

### రేసులో ముందున్న శివరాజ్ సింగ్ చౌహాన్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28:**
భారతీయ జనతా పార్టీకి త్వరలో కొత్త అధ్యక్షుడు రాబోతున్నాడన్న వార్తల నేపథ్యంలో..తదుపరి అధ్యక్షపీఠం ఎవరిని వరిస్తుందో అన్న చర్చ సాగుతోంది. పార్టీకి విధేయకంగా ఉండడంతో పాటు సంఘ్, పరిషత్ అనుభవం ఉంటే అదనపు ఆకర్షణ కాగలదు. మరోవైపు పార్టీని నడిపించే సత్తా కూడా ముఖ్యం. వివిధ రాష్ట్రాలతో పరిచయం, అందరినీ కలుపుకుపోవడం వంటివికూడా మరీ ముఖ్యం. దీనికితోడు ఛరిష్మా కూడా అసవరం ఉంటుంది. ప్రస్తుతం పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతుండగా త్వరలోనే జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే పక్రియ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. మార్చి 15లోగా దీనిపై పార్టీ నూతన అధినేత పేరును ప్రకటించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో నడ్డా వారసుడెవరు అనేది ఆసక్తికరంగా మారింది. భాజపా రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే పక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలి. ఇప్పటివరకు 12 రాష్టాల్లో ఆ పక్రియ పూర్తయ్యింది. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం కనీసం మరో ఆరు రాష్టాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంటుంది. దీంతో భాజపా తమ కార్యాచరణను ముమ్మరం చేసింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాం, గుజరాత్ రాష్టాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రణాళికలు చేపట్టింది. మరోవైపు.. జాతీయఅధ్యక్షుడి పదవికి ప్రతిపాదిత పేర్లను సూచించాలని రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లను అధిష్ఠానం కోరింది. 2019లో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత 2020లో జేపీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. నడ్డా నాయకత్వంలో వివిధ రాష్టాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ భాజపా సత్తా చాటింది. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన కాషాయ పార్టీ.. నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొని ఆరోగ్యశాఖ బాధ్యతలు అప్పగించింది. ఈక్రమంలోనే పార్టీ అధ్యక్ష బాధ్యతలను మరో నాయకుడికి అప్పగించేందుకు సిద్ధమైంది. అయితే, ఈ పదవికి ఎవరిని తీసుకోనున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. రేసులో పలువురి పేర్లు తెర పైకి వస్తున్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్, మహారాష్ట్ర భాజపా అగ్రనేత వినోద్ తావడే పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే బిజెపిలో పేర్లు ప్రచారంలో ఉన్నా...అప్పటికప్పుడు మళ్లీ కొత్త పేర్లు వస్తుంటాయి. అయితే శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు ప్రముఖంగా వినపడుతోంది.

## సొరంగ ప్రమాదంలో 8మంది సజీవసమాధి

**అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు**

**బురదలో కూరుకు పోయిన వారి శవాలు**

**బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది**



**నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి28:**
శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి ఉంటారన్న ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరింత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలు కూరుకు పోయినట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం గాలిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకుపోయిన వారి స్థితిని తెలుసుకునేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు. రక్షణ బృందాలు ఆచూకీని కనుగొని, బాధితుల మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## గత పదేళ్లలో టన్నెల్ ఎందుకు పూర్తి చేయలేదు

**హరీష్ రావు అసలు విషయాలు మాట్లాడాలి**

**మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి28:**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అని హరీశ్ రావు అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేక పోయారన్నారు. హరీశ్ రావు సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడని ఎద్దేవా చేశారు. అడిగిన దానికి తప్ప.. అన్నిటికి హరీశ్ రావు స్పందిస్తారని విమర్శించారు. ప్రమాదం జరగగానే హరీష్ రావు ఎందుకు రాలేదని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కి హరీష్ రావు వంద వాహనాల్లో యుద్దానికి వెళ్లినట్టు వచ్చారు. అడిగిన దానికి తప్ప.. అన్నింటికీ ఆయన స్పందిస్తారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేకపోయారు. డబ్బులు లేక తవ్వలేదా ఎస్ఎల్‌బీసీ లేదా.. కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని తవ్వలేదా?. హరీష్ సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడు. ప్రమాదం జరగగానే హరీష్ ఎందుకు రాలేదు. నేను ఒక్కడినే టన్నెల్ లోపలికి వెళ్ళాను.

టన్నెల్‌లోకి వాటర్, బురద వచ్చి ముసుకుని పోయింది. అది తీస్తే మరలా వరద వస్తది కదా. 8 మందిని తీయడానికి 100 మంది లోపలికి పోయారు. బురద, నీళ్లు వస్తున్నప్పుడు మళ్ళీ ప్రమాదం జరిగితే.. ఇంకో ఘటన జరుగుతుంది కదా?. జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. జాతీయ సంస్థలు అన్నీ వచ్చాయి, ఆ సంస్థలు చెప్పినట్టు చేస్తున్నాం' అని మంత్రి జూపల్లి తెలిపారు. 'జిల్లా మంత్రిగా నేనే టన్నెల్‌లోకి వెళ్లి వచ్చా. మమ్మల్ని రానివ్వలేదు అని కొందరు డ్రామా చేశారు. రావడానికి అనుమతి ఇచ్చింది మేమే, రాజకీయ లబ్ది కోసం డ్రామా చేస్తున్నారు. మీరేమైనా అధికారంలో ఉన్నప్పుడు అనుమతి ఇచ్చారా?. వచ్చి చూడాలి అనుకుంటే.. 100 వాహనాల్లో వస్తారా?. పాలమూరు రంగారెడ్డిలో ప్రమాదం జరిగితే కేసీఆర్ వచ్చాడా?.. పవర్ హౌస్ మునిగితే కేసీఆర్ వచ్చాడా?, మంత్రి వచ్చాడా?.. కొండగట్టు ప్రమాదంలో 65 మంది చనిపోతే కేసీఆర్ వెళ్ళాడా?.. కాళేశ్వరం టన్నెల్‌లో ఏడుగురు చనిపోయినపుడు కేసీఆర్, హరీష్ పోయాడని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు.

# విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి పెట్టాలి

**డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ )పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు**

**విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల, భౌతిక నియమాల పట్ల ఆసక్తి కలిగి ఉండాలి**

**డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ )పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ పిలుపు!**

**వేడుకలను లను విజయవంతం చేసిన ప్రిన్సిపాల్ లు జుబేదా,రీత,సైన్స్ టీచర్లను ప్రత్యేకంగా అభినందనలు**






**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 28**
విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనల వైపు కూడా దృష్టి పెట్టాలని నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ )పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ పిలుపునిచ్చారు.శుక్రవారం డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ )పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటం కు పూలమాలవేసి నివాళులర్పించి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాల మోడల్స్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ )పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ..నేటి సమాజంలో అన్ని ప్రయోగాలతో ప్రపంచాన్ని నడిపించేది సైన్స్ అని నిత్యజీవితంలో సైన్స్ లేకుండా జీవన పరిణామ క్రమం నాగరికత అభివృద్ధి చెందలేదని, శాసన విజ్ఞానంలో ముందున్నారాని ఆ దేశాలు మాత్రమే ఇవాళ ప్రపంచ అభివృద్ధిలో గానీ మానవ అభివృద్ధిలో గానీ ముందు వరుసలో ఉన్నాయి .ఆ విధంగా భారతదేశం కూడా సివి .రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ద్వారా మొట్టమొదటి నోబెల్ ప్రైజ్ ను గెలుచుకున్న మొదటి భారతీయుడు మొదటి ఆసియా వాసిగాను పేరు ప్రఖ్యాతలు గడించారు వారు వేసిన పునాది ద్వారా ఇవాళ దేశం అనేక రంగాలలో సైన్సును ఉపయోగించుకొని అభివృద్ధి చెంది వాళ్ళ ద్వారా ఎంతో సహాయాన్ని కూడా చేపట్టడానికి ముందున్నదని సైన్స్ అంటే రుజువు అనే విషయాలను ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకోని స్ఫూర్తిని రగిలించి భారతీయ యువ శాస్త్రవేత్తలుగా ఎదుగేందుకు రాబోయే తరం మరిన్ని ఆవిష్కరణలకు సంసిద్ధం కావాలంటే విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల, భౌతిక నియమాల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ ఈ వేడుకలను లను విజయవంతం చేసిన ప్రిన్సిపాల్ లు జుబేదా,రీత,సైన్స్ టీచర్లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రీత, హెచ్ఆర్డి విజయలక్ష్మి, అనూష, కిరణ్మయి, చంద్ర, ప్రవళిక,శృతి,కరుణాకర్, వేణు,కిరణ్, సాయికిరణ్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరాగా ప్లే - హైస్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**తొలిసమయం, కొత్తగూడెం ఫిబ్రవరి 28 :**
స్థానిక కొత్తగూడెం మేదరబస్తి లోని శ్రీరాగా ప్లే- హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, సైన్స్ ఎక్సిబిట్స్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎస్ జాహ్నవి (10వ), రీషిత్ రాణా (9వ), నిహాల్ (9వ), ఎస్ కార్తిక్ (8వ) తరగతుల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. ప్లే స్కూల్ చిన్నారుల ఫాన్సీ డ్రెస్సులు అలరించాయి. వీరిలో సర్ సి వి రామన్ గా హుస్సేన్ (యూకేజీ), అబ్దుల్ కలాం గా చైత్రిక (యూకేజీ) లు ఫాన్సీ డ్రెస్సుల్లో వచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హాజరైన పాఠశాల యాజమాన్యం మల్లారపు వర ప్రసాద్, మల్లారపు కవితలు సైన్స్ ఉపాద్యాయులు సర్వేశ్వరరావు (ఫిజిక్స్), రేష్మా (బయాలజీ) లను బహుమతులతో సత్కరించారు. అనంతరం కరస్పాండెంట్ వరప్రసాద్ మాట్లాడుతూ సర్ సివి రామన్ నా మతం , నా ఆరాధ్య దైవం సైన్స్ అన్నారని, రామన్ ఎఫెక్టు ఫలితమే ఈ జాతీయ సైన్స్ దినోత్సవమని ఆన్నారు. రామన్ ఎఫెక్టు ఆవిష్కరణ జరిగి సరిగ్గా ఈ రోజుకు 95 సంవత్సరాలైందని తెలిపారు. డైరెక్టర్ కవిత మాట్లాడుతూ ఎంతోమంది సైంటిస్టులు ఈ ప్రపంచానికి విలువైన విజ్ఞానం అందించారని, సైన్స్ నిత్య జీవితంలో ఓ ముఖ్యమైన అంశంగా మారిందని, నేటి విద్యార్థులే రేపటి భావి భారత సైంటిస్తులన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, కౌసర్, శోభా, జ్యోతి, రాంసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు

**మహిళా జర్నలిస్ట్ కు రు.14వేల ఆర్థిక సహాయం**

**తొలిసమయం, హైదరాబాద్ ఫిబ్రవరి 28 :**




సహచర మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్తారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తోటి విలేకరు లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో వారికి తోచిన మేరకు మహిళా జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులలో ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు.ఆర్థిక సహాయం అందజేతలో కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్, దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజారాణి, బెల్దె అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి, వెంకట్, రామచంద్రమూర్తి, గంగి కృష్ణ, ముత్యం ముకేశ్ గౌడ్, జి.శ్రీనివాస్ రావు, గుమ్మడి హరిప్రసాద్, నిరంత్ గౌడ్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ...అబార్షన్ చేస్తే చట్టరీత్య నేరం

### హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య...



**తొలి సమయం హన్మకొండ ఫిబ్రవరి 28:**
లింగ నిర్ధారణ మరియు అబార్షన్ చేస్తే చట్టరీత్య నేరమని హనుమకొండ డిఎంహెచ్ఓ ఈ అప్పయ్య అన్నారు. గర్భస్త పూర్వ మరియు పిండ లింగ నిర్ధారణ చట్టం(%లాజడ్రూచీఱ%) జిల్లా స్థాయి అడ్వైసరీ కమిటీ సమావేశ శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జరిగింది. సమావేశానికి డాక్టర్. ఏ. అప్పయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అడ్వైసరీ కమిటీ సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ మరియు ఇతర విభాగాలు లింగ వివక్షత, బాలికల ప్రముఖత పై అవగాహన తో పాటు %లాచీఱ% చట్టం, %మీూ% చట్టం ఖచ్చితంగా అమలుకు కృషి చేయడం జరుగుతున్నదని అయినపట్టికి కొందరు గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం డాక్టర్లు, అర్హత లేని వైద్యులను సంప్రదిస్తున్నారని ఇది చట్ట విరుద్ధామన్నారు. చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు. కమిష్ నర్ కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశం ప్రకారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిభంధనలు ఉల్లగించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు. సభ్యులు ఇచ్చిన సలహాల ప్రకారం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో కప్లియంట్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే **pndtmtpcomplaintsdmhohnk @gmail.com** ద్వారా కూడా కప్లియంట్ చేయవచ్చు అన్నారు. అడ్వైసరీ కమిటీ సభ్యులు జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలలో ప్రత్యేక శ్రద్ద వహించి క్షత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే కిట్స్ అమ్ముతున్నతు వంటి మందుల షాప్ ల నిర్వహకులు అమ్ముతున్నటు వంటి వారి వివరాలు, ప్రిస్క్రిప్షన్ చేసిన డాక్టర్ వివరాలను తప్పకుండా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లా పౌర సంబందాల శాఖాధికారి భాను ప్రసాద్ మాట్లాడుతూ తమ యొక్క కళా బృందాల వారిచే ఈ అంశాల పై కళా జాత ప్రదర్శనలు నిర్వహిస్తామ న్నారు.ఈ సమావే శంలో డి.ఎం.హెచ్ ఓ.డాక్టర్.ఏ. అప్పయ్య,జిఎంహెచ్ ప్రొఫేసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ జే. రాజేశ్వరి, డాక్టర్ మంజుల, జిల్లా పౌర సంబందాల శాఖాధికారి భాను ప్రసాద్, డాక్టర్ కవిత, పాల్గొన్నారు.



### పెరుగుతున్న మతపరమైన ఉద్రిక్తతల మధ్య

# సామరస్యం, ఐక్యత అవసరం

### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్

**తొలిసమయం, హైదరాబాద్ :**
ఇటీవల పూణేలో చేసిన ఉద్వేగభరితమైన ప్రసంగంలో, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ భారతీయులను విభజన వాక్చాతుర్యాన్ని తిరస్కరించి శాంతియుత సహజీవనాన్ని స్వీకరించాలని కోరారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లోని షాహి జామా మసీదు మరియు రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ వంటి ప్రార్థనా స్థలాల చుట్టూ ఉన్న వివాదాలను ప్రస్తావిస్తూ, మతపరమైన ప్రదేశాలపై వివాదాలను రేకెత్తించడం భారతదేశ ఐక్యతకు హానికరమని భగవత్ నొక్కి చెప్పారు. “విభిన్న విశ్వాసాలు మరియు సిద్ధాంతాలు ఎలా సామరస్యంగా కలిసి జీవించగలవో భారతదేశం ఒక ఉదాహరణగా చూపాలి” అని భగవత్ ప్రకటించారు. “విశ్వగురు భారత్” అనే ఉపన్యాస శ్రేణిలో భాగంగా మాట్లాడుతూ, దేశ చరిత్ర నుండి నేర్చుకోవాలని మరియు సామాజిక అసమ్మతికి దారితీసిన తప్పులను పునరావృతం చేయకుండా ఉండాలని ఆయన పౌరులకు పిలుపునిచ్చారు. భారతదేశం వృద్ధి మరియు ప్రపంచ నాయకత్వం యొక్క కీలకమైన దశలో ఉంది, కాబట్టి దాని ఆశయాలు మరియు దేశీయ అసమ్మతుల మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉంది. రామాలయ వివాదాన్ని పోలిన కొత్త వివాదాలు మత సమాజాల ప్రయోజనాలకు హాని కలిగిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఈ అంశాలు త్వరగా దృష్టిని ఆకర్షించి ప్రపంచ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను దెబ్బతీస్తుండటం కూడా అంతే ఆందోళనకరం. అయితే, రామాలయం మరియు ఇతర ప్రదేశాల మధ్య పోలిక విషయానికి వస్తే – హిందువులకు చాలా కాలంగా ఉన్న విశ్వాసం – మరియు ఇతర మతపరమైన ప్రదేశాలకు సంబంధించిన ప్రస్తుత ఆరోపణల తరంగం – భగవత్ చెప్పినట్లుగా – ద్వేషం మరియు శత్రుత్వంతో నడిచే విషయానికి వస్తే – ఈ సమస్యలు వాటి స్వభావంలో విభిన్నంగా ఉంటాయి – “ద్వేషం మరియు శత్రుత్వంతో కొన్ని కొత్త ప్రదేశాల గురించి సమస్యలను లేవనెత్తడం ఆమోదయోగ్యం కాదు.” అందువల్ల, వ్యక్తులు మరియు సమూహాలు వ్యక్తిగత లేదా రాజకీయ లాభం కోసం మతపరమైన భేదాలను ఉపయోగించుకోకుండా ఉండాలని, అలాంటి చర్యలు దేశ నిర్మాణాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తూ నొక్కి చెప్పాలి.సామాజిక ఘర్షణ మరియు విభజనలను తగ్గించడానికి ఒక మార్గంగా భారతదేశ ప్రాచీన సంస్కృతి మరియు సంప్రదాయాలను, విభిన్న విశ్వాసాల పట్ల సమగ్రత మరియు గౌరవాన్ని తిరిగి నొక్కి చెప్పడం అత్యవసరం. భారతదేశ సాంప్రదాయ గతం ఉగ్రవాదం, దూకుడు, మెజారిటీవాదం మరియు ఇతరుల పట్ల దుర్వినియోగ విధానం యొక్క వ్యక్తీకరణలను అణచివేసింది. భారతదేశం యొక్క సహనశీలత కలిగిన గతం నుండి ఎవరూ తమ ఆధిపత్యాన్ని ప్రకటించకూడదని మరియు ఇతర మతాలకు, ముఖ్యంగా మైనారిటీలకు సూత్రప్రాయమైన స్థలాన్ని సులభతరం చేసేవారిగా వ్యవహరించాలని %=వూ% చీఫ్ నొక్కి చెప్పారు. భారతదేశం యొక్క బలం బహుత్వవాదాన్ని స్వీకరించే సామర్థ్యంలో ఉంది, ఇది శతాబ్దాలుగా సంస్కృతులు మరియు విశ్వాసాల సమ్మేళనంగా దేశం వికసించడానికి అనుమతించిన లక్షణం. భారతదేశ గుర్తింపు మెజారిటీ మరియు మైనారిటీ అనే ద్విపదను అధిగమిస్తుంది. దీని ప్రకారం, ప్రతి ఒక్కరూ భారతదేశం యొక్క సమ్మిళిత గుర్తింపు యొక్క బలాన్ని గ్రహించినప్పుడు, మెజారిటీ లేదా మైనారిటీ అనే ద్విపద అదృశ్యమవుతుంది మరియు అందరూ ఒక్కటే అనే గుసగుస ప్రబలంగా ఉంటుంది. అదనంగా, ప్రతి వ్యక్తికి భయం లేదా పక్షపాతం లేకుండా తాము ఎంచుకున్న విశ్వాసాన్ని ఆచరించే స్వేచ్ఛ ఉండాలి.పెరుగుతున్న విభజన సవాలును పరిష్కరించడానికి, హిందూ-ముస్లిం ఐక్యత మరియు సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి సమిష్టి కృషి అవసరం. వివాదాస్పద సమస్యలను పరిష్కరించడంలో సంభాషణ మరియు పరస్పర గౌరవం యొక్క ప్రాముఖ్యతను ఈ దృక్పథం నొక్కి చెబుతుంది. రెండు సమాజాలు తేడాల కంటే సాధారణతలకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు భారతదేశ ప్రజాస్వామ్య మరియు లౌకిక నీతిని నిలబెట్టడానికి కలిసి పనిచేయడం నేర్చుకోవాలి. సోషల్ మీడియా విభజన కథనాలను పెంచే యుగంలో సంయమనం మరియు జాగ్రత్త భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బహుత్వవాదాన్ని పునరుద్ధరించడానికి ఉమ్మడి ప్రయత్నానికి స్తంభాలు. రెచ్చగొట్టే వాక్చాతుర్యాన్ని తిరస్కరించాలి మరియు శాంతియుత సహజీవనానికి నిబద్ధతను పునరుద్ఘాటించాలి. భగవత్ సందేశం విస్తృత సామాజిక మార్పును ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుంది. “ప్రపంచం చూస్తోంది” అని భగవత్ అన్నారు, భారతీయులు ఇతర దేశాలకు అనుగుణంగా సామరస్యపూర్వక సహజీవనాన్ని నమూనా చేయాలని కోరారు. అంతర్గత విభజనలను పరిష్కరించడం ద్వారా, భారతదేశం వైవిధ్యంలో ఐక్యతను పెంపొందించడంలో ప్రపంచ నాయకుడిగా ఎదగగలదని మరింత నమ్ముతారు. ఈ సందర్భంలో, భగవత్ ప్రసంగం భారతదేశం విశ్వగురువుగా – ప్రపంచ గురువుగా మారగల సామర్థ్యాన్ని సకాలంలో గుర్తు చేస్తుంది. సహనం మరియు బహుత్వ విలువలను సమర్థించడం ద్వారా, భారతదేశం మతపరమైన మరియు సైద్ధాంతిక భేదాలు సంఘర్షణ లేకుండా ఎలా సహజీవనం చేయగలవో ప్రదర్శించగలదు.ఈ దార్శనికతను సాకారం చేసుకోవడానికి, భగవత్ అన్ని విశ్వాసాలను గౌరవించే మరియు సంభాషణను పెంపొందించే సమ్మిళిత విధానాన్ని కోరింది. మత నాయకులు మరియు సమాజాన్ని ప్రభావితం చేసేవారు విభజనలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తారని గమనించబడింది.

విద్యా సంస్థలు కూడా యువ మనస్సులలో సహనం మరియు సానుభూతి విలువలను పెంపొందించడం ద్వారా దోహదపడతాయి. భగవత్ ప్రసంగం సామరస్యంపై దాని ప్రాధాన్యతకు విస్తృతంగా ప్రశంసలు అందుకున్నప్పటికీ, ఇది పౌరులకు చర్యకు పిలుపుగా కూడా పనిచేస్తుంది. ఐక్యమైన మరియు శాంతియుత భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతి వ్యక్తి, సమాజం, సంస్థ నుండి ప్రయత్నాలు అవసరమని ఇది గుర్తు చేస్తుంది. భగవత్ ముగించినట్లుగా, “ఈ దేశంలో ప్రతి ఒక్కరూ తమ ఆరాధనా విధానాన్ని ఆచరించగలగాలి.” ఆయన మాటలు భారతదేశ సమిష్టి మనస్సాక్షికి విజ్ఞప్తిగా ప్రతిధ్వనిస్తాయి, చిన్న చిన్న విభజనలకు అతీతంగా దేశాన్ని ఎదగాలని మరియు భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భూమిగా దాని వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహింఛాలి

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు**

**మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీలి**

**సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి**

**ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**

**తొలి సమయం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 28**

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా



నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్ష ల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9255 మంది విద్యార్థులు మరియు రెండవ సంవత్సరంలో 10003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపర్డెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు 13 మంది, డిపార్ట్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది మరియు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విధులు నిర్వహించే చీఫ్ సూపర్డెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కస్టోడియన్ అధికారులు మరియు డిపార్ట్మెంట్ అధికారులకు ఈరోజు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎన్పీడీసీఎల్ ఎస్సీ మహేందర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులుగా ననుమాస కర్ణాకర్

**కార్యదర్శిగా దొంతి సంతోష్ గౌడ్**



ననుమాస కర్ణాకర్



దొంతి సంతోష్ గౌడ్

**తొలి సమయం నర్సంపేట, ఫిబ్రవరి 28:** హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ (టు సర్వ్ ద సొసైటీ) ఉపాధ్యక్షులుగా పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస కర్ణాకర్ నియమితులయ్యారు. గతంలో కార్యవర్గ సభ్యునిగా, సంయుక్త కార్యదర్శిగా, ప్రచార కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేసిన ననుమాస కర్ణాకర్ ఫౌండేషన్ కు ఉపాధ్యక్షులుగా నియమించినట్లు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు తెలిపారు... చెన్నారావుపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పాత ముగ్దుంపురం గ్రామ ఉప సర్పంచ్ గా గతంలో పనిచేసిన కర్ణాకర్.. ఒకవైపు క్రియాశీలక రాజకీయాల్లో పనిచేస్తూనే, మరోవైపు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. అందుకే ననుమాస కరుణాకర్ ను హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ కు ఉపాధ్యక్షునిగా నియమించినట్లు వెల్లడించారు. అదే క్రమంలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన దొంతి సంతోష్ గౌడ్ ను ఫౌండేషన్ కు కార్యదర్శిగా నియమించినట్లు అధ్యక్షులు వేములపల్లి రాజు తెలిపారు. చెన్నారావుపేట గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా, అడ్తి వ్యాపారిగా సుపరిచితుడైన దొంతి సంతోష్... హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వివిధ కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే దొంతి సంతోష్ ను కార్యదర్శిగా నియమించి కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్ కుమార్, కోశాధికారి నూనె సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి సంకటి రాజేంద్రప్రసాద్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, కుండె మల్లయ్య, గొడిశాల మల్లయ్య, కార్యవర్గ సభ్యులు బొనగాల శ్రీనివాస్, పోతు అశోక్, తాళ్లపల్లి రమేష్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 28:**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లోని చాపల బండ గ్రామంలో వరంగల్ జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం దుగ్గొండి మండలం చాపల బండ గ్రామంలో అధికారులతో కలిసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలలతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ.. అడిగి తెలుసుకున్నారు.కర్ణాల కుంట లో చేపడుతున్న ఈజీఎస్ పనుల ద్వారా నిర్మిస్తున్న ఫిష్ పాండ్ తవ్వకాల పనులను కలెక్టర్ పరిశీలించారు. కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు.త్రాగునీటి కి ఇబ్బంది ఉందనీ బావులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రస్తుతం ఉన్న బావులను పూడికతీత పనులు చేయించాలని %ఊ=ఋా% ను, బావులు లేని ప్రాంతంలో త్రాగునీటి బావులను అద్దెకు ఏర్పాటు చేయాలనిఎంపీడీవో ను ఆదేశించారు.ప్రభుత్వం సంక్షేమ పథకాల ప్రజలకు చేరువయ్యే విధంగా చేయాలని, వారికి కావలసిన ఫామ్ ఫ్యాండ్స్ , పాడి పశువుల పెంపకం , చేపల పెంపకం , హార్టికల్చర్లో తోటల పెంపకం వంటి పనులు ఎంచుకొవాలని ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ సేద్యానికి భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని నేల రకాన్ని బట్టి రకరకాల పంటలు వేయాలని కలెక్టర్ సూచించారు. ఉత్సాహం కలిగిన రైతులు వారికి అవగాహన ఉన్న పంటలు,పాడి,ఫిష్ ఫ్యాండ్ తదితర జీవనోపాధి కై ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఆయా శాఖల సంబంధిత అధికారులతో క్షేత్ర స్థాయి లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అయితే ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం చాపల బండ తండ లో ఈజీఎస్ పథకం క్రింద నాగపురి రాజేందర్ అనే రైతు ఎకరం భూమిలో వేసిన డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించి, సాగు విధానాన్ని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగంలో మరింతగా ముందుకెళ్లాలని రైతుకు సూచించారు.ఉపాధి పనులలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌశల్యా దేవి జడ్పి సిఇఓ రాం రెడ్డి, ఎంపీడీవో అరుంధతీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేయిస్థంబాల గుడిని సందర్శించిన యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్



**తొలి సమయం హనుమకొండ ఫిబ్రవరి 28:**

హనుమకొండ లోని చారిత్రక వేయిస్తంబాల గుడిని హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ శుక్రవారం సందర్శించారు. ఆలయ సందర్శనకు వచ్చిన యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ కు ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో రుద్రేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించారు. అర్చకులు ఆశీర్వాచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు పూలమాల, శాలువలతో యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ ను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఫోర్ట్ వరంగల్ ను సందర్శించారు.యూఎస్ కాన్సుల్ జనరల్ వెంట పర్యాటక శాఖ జిల్లా అధికారి శివాజీ, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, హనుమకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక క్రమశిక్షణ పొదుపు ద్వారానే సాధ్యం

**మాజీ జెడ్పిటిసి పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి**



**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 28:**

నర్సంపేట రూరల్ మండలంలోని రాజపల్లె గ్రామంలో నర్సంపేట రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించిన మైత్రి మహిళా పొదుపు సంఘం 17వ వార్షికోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ స్వప్న సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణ పొదుపు ద్వారానే సాధ్యమవుతుంది, కుటుంబ బాధ్యతలు నిర్వహించే మహిళలు ఐక్యమత్యంతో పొదుపును పాటించడం వలన కుటుంబం తద్వారా సంఘం మరియు గ్రామం అభివృద్ధి చెందుతుంది. గత 17 సంవత్సరాలుగా గ్రామా మహిళలంతా కలిసి ఒకే కుటుంబ సభ్యులుగా క్రమశిక్షణతో సంఘాన్ని నడపడం నాకు ఎంతో స్ఫూర్తి ఇచ్చింది. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని కోరుతూ సంఘ బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మరియు మైత్రి పొదుపు సంఘం బాధ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలోకి చేరిక

**బిజెపి కండువా కప్పి ఆహ్వానం పలికిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 28:**

నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్. గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూర కృష్ణ గౌడ్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ద్వారా నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని బీజేపీ పార్టీ పట్ల విశ్వాసం పెరిగి పార్టీలోకి పెద్దఎత్తున చేరికలు జరుగుతున్నా యన్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ యువతకు పెద్దపీట వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తుందని కాబట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి,వల్లే పార్వతలు, యువమోర్చ నాయకులు విగ్నేష్ గౌడ్ పాల్గొన్నారు.

## 23వ వార్డు మాజీ కౌన్సిలర్ బాణాల ఇందిరా భర్త రాంబాబు మృతి

**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 28:**



నర్సంపేట మున్సిపాలిటీ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ బాణాల ఇందిరా భర్త బాణాల రాంబాబు గుండెపోటుతో శుక్రవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు మృతి చెందాడు... రాంబాబు మృతి పట్ల కాలనీవాసులు కంటతడి పెట్టారు.. సహచర మాజీ కౌన్సిలర్లు గంప సునీత, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 28**
పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పాఠశాలలు మరియు కళాశాలలు వంటి సంస్థలు నిర్వహించే అనేక కార్యక్రమాలు జరుగుతాయి. జడ్.పి.హెచ్.ఎస్ చిట్యాల పాఠశాలలో పిల్లలకు సైన్స్ కు సంబంధించి వివిధ విషయాలపై అవగాహన కల్పించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరోజు విజయకుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

### ఎఎంసి వైస్ చైరన్ బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 28**
దంతాలపల్లి మండలం దొనకొండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ 2023లో మంజూరైనది. సరైన స్థలము కొరకు పరిశీలన చేయటం జరిగినది. ఈ క్రమంలో దొనకొండ నుంచి మద్దిరాల వెళ్ళు దారిలో గల ప్రభుత్వ స్థలంలో పరిశీలన చేయడం జరిగినదని దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొర్రూరు ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం

### అభ్యాస్ స్కూల్ కృష్ణవేణి క్యాంపస్

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 28**



తొర్రూరు మండల కేంద్రంలోని కృష్ణవేణి క్యాంపస్ లో విద్యార్థిని విద్యార్థులకు జాతీయ సైన్స్ డే గురించి అవగాహన కల్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం యొక్క లక్ష్యాలు ప్రజల దైనందిన జీవితంలో ఉపయోగించే సైన్స్ ప్రాముఖ్యత గురించి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మానవ సంక్షేమం కోసం సైన్స్ రంగంలో అన్ని కార్యకలాపాలు, ప్రయత్నాలు మరియు విజయాలను ప్రదర్శించడానికి. సైన్స్ రంగంలో అభివృద్ధికి అన్ని అంశాలను చర్చించడానికి మరియు కొత్త టెక్నాలజీలను అమలు చేయడానికి ఇది జరుపుకుంటారు. భారతదేశంలో శాస్త్రీయ దృక్పథం ఉన్న పౌరులకు అవకాశం కల్పించడానికి. ప్రజలను ప్రోత్సహిస్తారు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ పి అపర్ణ

**తొలి సమయం వరంగల్ ఫిబ్రవరి 28:**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాల లో శుక్రవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను నిర్వహించారు సందర్భంగా విద్యార్థులచే సైన్స్ ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన ప్రిన్సిపల్ పి.అపర్ణ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందని భవిష్యత్తులో విద్యార్థులు సైన్స్ రంగంలో ఉన్నత స్థానంలో ఉంటారని అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాంఘిక సంక్షేమ గురుకులాల పైన ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. విద్య పట్ల ఆసక్తి చూపుతున్నారు ప్రైవేట్ అండ్ కార్పొరేటు స్థాయిలో పోటీపడి విద్యను అందిస్తున్న ఈ విద్యాసంస్థలలో విద్యార్థులు ఉన్నంత శిఖరాలకు చేరేలా మా ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం చే అనునిత్యం పిల్లలకు విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల్లో సైన్స్ ఎగ్జిబిషన్ తయారు చేసిన వారిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఆరుగురికి ప్రిన్సిపల్ బహుమతులు ప్రైజ్ మనీ అందజేశారు, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నంత విద్యను అభ్యసించాలని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని విద్యార్థుల కు సూచించారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు సొంత ఖర్చులతో ప్రథమ ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకి ఆరు పెన్ పౌచులు, ఎగ్జిబిషన్ లో పాల్గొన్న విద్యార్థులకు 90 పెన్నులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జోష్ణ. వైస్ ప్రిన్సిపల్ స్వాతి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పేరెంట్స్ కమిటీ సభ్యులు మంకాల యాదగిరి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజ్ డమ్ హై స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు




**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 28:**
జాతీయ సైన్స్ డే సందర్భంగా నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ లో శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి... ఈ సందర్భంగా హై స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేర్ వేడుకల్లో శాస్త్ర -సాంకేతిక, గణిత, సాంఘిక శాస్త్ర, తెలుగు, హిందీ,ఇంగ్లీష్ భాషా సామర్థ్య రంగాల్లో దాదాపు 500 మంది విద్యార్థులతో 200కు పైగా ఎగ్జిబిట్లను, విజ్ డమ్ ప్రీ స్కూల్ నందు 120 మంది విద్యార్థులతో 50 ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగింది. లో కాస్ట్ నో కాస్ట్ విధానం తో చిన్నారులు పలు రకాల పరికరాలను, నిత్యజీవితంలో సమస్త మానవాళికి అవసరమగు వాటిని రూపొందించి పలువురి పట్టణ ప్రజల, తల్లిదండ్రుల, విద్యాభిమానుల ప్రశంసలను పొందడం జరిగింది. లో కాస్ట్ నో కాస్ట్ విధానంలో చిన్నారులు తమ మేధాశక్తిని ఉపయోగించి పలు రకాల ఎగ్జిబిట్లను ప్రదర్శించడం విశేషం. ప్రపంచ ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ (రామన్ ఎఫెక్ట్) ని స్మరిస్తూ పాఠశాలలో సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే సృజనాత్మక శక్తిని కలిగి ప్రతి అంశాన్ని నిషితంగా పరిశీలిస్తూ భావిభారత శాస్త్రవేత్తలుగా రాణించాలని, ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ %ఢ% ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, సైన్స్ ఫెయిర్ ఇన్చార్జి రఘుపతి రెడ్డి,హారిక, వీరభద్రయ్య, సుకన్య, వెంకటేశ్వర్లు, యాదయ్య, అరుణ, రమ్య, ఆంజనేయులు, సుహాసిని, దివ్య, సరితా రాణి, మాధవి, భద్రయ్య లతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**హర్షం వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యే లకు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు: ఎంపీ**

**గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన ఎంపి కడియం కావ్య**

**తొలి సమయం వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 28:**
వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఎంపీ డా.కడియం కావ్య హర్షం వ్యక్తం చేసారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వెల్లడించారు. గత పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్వోసీ అడ్డంకిని రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి,



బోర్డులో పెట్టి ఎన్వోసీ ఇచ్చేలా చేసిందన్నారు. దీంతో హెచ్ఏఐఎల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్వోసీ ఇచ్చారని పేర్కొన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఇప్పటికే మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణకు తెలంగాణ సర్కార్205 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. భూ సేకరణ పనులు పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకు ఎంపీ కృతజ్ఞతలు తెలియజేసారు.

# దాట్ల హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**తొలి సమయం దంతాల పెల్లి ఫిబ్రవరి 28**
దంతాలపల్లి మండలలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



ఎస్కే ఆశ గారు మాట్లాడుతూ తార్కిక ఆలోచన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు విద్యార్థులు పరిశోధన చేయుటకు ప్రేరణ కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ దాట్ల ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ప్రభావాన్ని కనుగొన్నందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకామని పిల్లలకు వివరించడం జరిగింది, ఇలాంటి సైన్స్ డే కార్యక్రమాలు పాఠశాలలో జరపడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని, తన చుట్టూ ఉన్న పరిసరాలను విద్యార్థులు నిశితంగా పరిశీలిస్తారని, మూఢనమ్మకాలపై అవగాహన పొందుతారని , విద్యార్థులు శాస్త్రీ ఆలోచన పెంపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన జీర్ణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, జల చక్రం, జంతువుల జీవన విధానం, ఆహార పిరమిడ్ కార్బన్డయాక్సైడ్ వాయువును గుర్తించడం వంటి ప్రాజెక్ట్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అనిత కుమారి, కవిత ,అపర్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధే జిల్లా పోలీసుల ప్రధాన ధ్యేయం: ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 28**
దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఈ రోజు నుండి ములకపాడు క్రీడా మైదానంలో మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఏఎస్పీ భద్రాచలం విక్రాంత్ సింగ్ ఐపిఎస్ లు పాల్గొన్నారు.నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54 టీమ్ లు పాల్గొననున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని తెలియజేశారు. దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ



మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఇటీవల అండర్-19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగిడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు.క్రీడాకారులందరూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాలప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు.ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను మరియు భద్రాచలం ఎ ఎస్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో 141 %ఎఅ% అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్,దుమ్ముగూడెం సిఐ అశోక్,ఎస్సైలు వెంకటప్పయ్య,గణేష్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101